## పీపుల్స్ ఫ్రంట్

### ఉద్యమ ఆకాంక్షల ఎజెండా

విషయసూచిక :


1. పాలనారంగంలో మార్పులు:
   - టీఆర్ఎస్ ప్రభుత్వ నియంతృత్వ, అవినీతిపూరిత, దోపిడీ పాలన అంతమొందించటానికి పాలనా రంగంలో మార్పులు
   - పంచాయతీరాజ్ వ్యవస్థ
2. తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం
3. సమానత్వం - సామాజిక న్యాయం - సాధికారత
4. ఉపాధి / ఉద్యోగం
   - సాంప్రదాయిక వృత్తులు
   - గల్ఫ్ కార్మికులు
5. వ్యవసాయం
   - రైతుపక్షపాత భూసేకరణ విధానం
6. విద్య
7. వైద్యం/ఆరోగ్యం
8. మౌలిక సదుపాయాలు
9. సాంస్కృతిక రంగం
10. పారిశ్రామిక రంగం

# పీపుల్స్ ఫ్రంట్

## ఉద్యమ ఆకాంక్షల ఎజెండా

సకల జనులు, సబ్బండ వర్ణాలు కలిసి కొట్లాడి తెచ్చిన తెలంగాణ నాలుగేళ్ళలో ఆగమైపోయింది. ఉద్యమ ఆకాంక్షలను అమలు చేస్తదని ఆశతో ప్రజలు టీఆర్ఎస్‌కు అధికారం అప్పజెప్పితే గడీల పాలనను మరిపించే విధంగా పెత్తనం చలాయిస్తున్నది. ప్రభుత్వం ప్రగతి భవన్‌లో బందీ అయిపోయింది. తాము గెలిపించిన ప్రభుత్వాన్ని అడిగే అధికారం కూడా ప్రజలు కోల్పోయినారు. హైదరాబాద్‌లోని ధర్నాచౌక్ మూతబడింది. సెక్షన్ 30, సెక్షన్ 144 విధించి జిల్లాల్లో ప్రజలు రోడ్లమీదకు రాకుండా కట్టడి చేస్తున్నారు. సర్కారు సొమ్ము ఒక్క కుటుంబం పాలయింది. ఖజానాను కాంట్రాక్టర్లకు దోచిపెట్టినారు. అదీ చాలనట్లు వేలాది కోట్ల రూపాయలు అప్పు చేసినారు. నాలుగేళ్ళలో ప్రజల మౌలిక అవసరాలు తీరనే లేదు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు, వైద్య సౌకర్యం, ఫీజు రియింబర్స్‌మెంటు, దళితులకు 3 ఎకరాల భూమి, ప్రభుత్వ శాఖలలోని ఖాళీల భర్తీ అన్నీ అటకెక్కినాయి. రైతుల ఆత్మహత్యలలో తెలంగాణ దేశంలోనే రెండవ స్థానం!

ఈ నాలుగేళ్ల కాలంలో టీఆర్ఎస్ అధికారాన్ని ఇష్టానుసారం చెలాయించింది. వనరులను యథేచ్ఛగా కొల్లగొట్టింది. మనకు గుళ్ళో తీర్థప్రసాదాలు యిచ్చినట్టు అప్పుడపుడు పథకాల పేరుతో నాలుగు పైసలు మన మొఖాన కొట్టినారు. ఆ కుటుంబం కోట్ల రూపాయలు దండుకొని పోతోంది. నాలుగేళ్ల గడీల పాలనను కూల్చడానికి ప్రజాస్వామ్య పాలనను పునరుద్ధరించడానికి ఎన్నికలు ఒక సందర్భం, అవకాశం. ఎన్నికల ద్వారా ఉద్యమ ఆకాంక్షల సాధనకు కార్యాచరణను రూపొందించుకోవచ్చును.

స్థూలంగా, దిగువ ప్రాధాన్యతా రంగాల్లో ఉద్యమ ఆకాంక్షల సాధనకై సమూల, గుణాత్మక మార్పు రావలసిన, తేవలసిన అవసరం ఉన్నది. ఎన్నికలకు ముందు పీపుల్స్ ఫ్రంట్, ఎన్నికల అనంతరం సంకీర్ణ ప్రభుత్వానికి ఈ 'అమరుల ఆకాంక్షల 'ఎజెండా' రాజకీయ, తాత్విక పునాదిగా ఉంటుంది.

**1. పాలనారంగంలో మార్పులు: టీఆర్ఎస్ ప్రభుత్వ నియంతృత్వ, అవినీతిపూరిత, దోపిడీ పాలన అంతమొందించటానికి పాలనా రంగంలో మార్పులు:**

- తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధమైన రాష్ట్ర పునర్విభజన చట్టంలోని అన్ని అంశాలపట్ల తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడే విధానాలు, నిర్ణయాలు.
- రాష్ట్ర పునర్విభజన చట్టంలో ఆర్టికల్ 94 లో ఒప్పుకున్న ప్రకారం కేంద్రం పన్ను రాయితీలు, ప్రోత్సాహకాలు ఇచ్చి పరిశ్రమలు, రాష్ట్ర ఆర్థిక స్థితిలో పురోగతికి దోహదం చేసేలా పోరాటం, వెనుకబడ్డ ప్రాంతాలలో మౌలిక వసతులు, సాంఘిక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం ఆర్థిక సహాయం ఇవ్వాలని కేంద్రంపై పోరాటం.
- పారదర్శక, జవాబుదారీతనంతో కూడిన పాలన అందిస్తాం.
- ధర్నాచౌక్ పునరుద్ధరణ. సెక్షన్ 30, సెక్షన్ 144 విచ్చలవిడి నివారణ, ప్రజాస్వామ్య స్వేచ్ఛ పరిరక్షణ.
- శాంతియుతంగా సభలు సమావేశాలు నిర్వహించుకునే స్వేచ్ఛ.

- మానవ హక్కుల కమిషన్ పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి బలోపేతం చేస్తాం.
- ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కమిషన్‌ల బలోపేతం.
- పౌరసేవల చట్టం బలోపేతం. అన్ని సేవలు ప్రజలు హక్కుగా పొందటానికి అవకాశం కల్పిస్తాం.
- కర్నాటక తరహాలో లోకాయుక్త వ్యవస్థ బలోపేతం.
- భారీ కాంట్రాక్టులే అవినీతికి కేంద్రంగా మారుతున్నాయి. ఈపీసీ వ్యవస్థను రద్దు చేసి నిర్మాణ పనులను కట్టగట్టి బడా కాంట్రాక్టర్లకు ఇచ్చే పద్ధతికి స్వస్తి పలుకుతాం. స్థానికులకే కాంట్రాక్టుల అవకాశం.
- గత నాలుగేళ్లలో భారీ కాంట్రాక్టుల రూపకల్పన తీరుపై, కాంట్రాక్టుల అవార్డులపై న్యాయవిచారణ.
- హైదరాబాద్ విలీనం తరువాత సంక్రమించిన జాగీరు పాయగా, ఇనాం భూముల ప్రస్తుత పరిస్థితిపై న్యాయ విచారణ.
- ప్రజలకు చట్టబద్ధంగా సంక్రమించే హక్కులను ఇనుమడింపజేసే రీతిలో సంస్కరణలు.

**పంచాయతీరాజ్ వ్యవస్థ :**

- నిధులు కేటాయించి పంచాయితీల బలోపేతం. కాలపరిమితిని అనుసరించి విధిగా ఎన్నికల నిర్వహణ, రాజకీయ కారణాలతో సర్పంచ్‌లను సస్పెన్షన్ చేయకుండా చట్ట సవరణ.
- స్టేట్ ఫైనాన్స్ కమిషన్ బలోపేతం.
- జిల్లాలు, జోనల్ వ్యవస్థల సమీక్ష.
- పెండింగ్‌లో ఉన్న మండల, డివిజన్ డిమాండ్ల పరిష్కారం.
- పంచాయతీలో చేసుకున్న పురోగతి ప్రణాళిక అనుసారం రాష్ట్రం నుండి నిధులు.

**2. తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం:**

- అధికారంలోకి వచ్చిన మూడునెలల్లో ఉద్యమకాలంలో ఉద్యమకారులపై పెట్టిన అన్ని కేసుల ఎత్తివేత .
- అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోగా అమరులకు స్మృతివనం.
- అమరులకు, అమరుల కుటుంబాలకు గుర్తింపు. అమరుల ఆశయాల సాధనకోసం నిరంతర కృషి.
- తొలి, మలిదశ ఉద్యమకారులకు గుర్తింపు. ప్రభుత్వ పథకాల్లో భాగస్వామ్యం, పెన్షన్ సౌకర్యం.
- తెలంగాణ ఉద్యమ చరిత్రకు సంబంధించిన సాహిత్యం, ఆడియో, వీడియో రికార్డులు, ఫోటోలతో లైబ్రరీలు.
- ఉద్యమ చరిత్ర రికార్డు. పాఠ్యాంశాల్లో చేర్పు.

**3. సమానత్వం - సామాజిక న్యాయం - సాధికారత:**

- కోనేరు రంగారావు కమిటీ సిఫారసులను అమలు చేస్తాం-పేదలకు భూమిపై హక్కు కల్పిస్తాం,భూమి లేని నిరుపేదలకు భూ పంపిణీ కొనసాగిస్తాం.
- పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళ, మైనారిటీ వర్గాల భాగస్వామ్యం పెంచుతాం.
- ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ పటిష్టంగా అమలు. బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు .
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళ, మైనారిటీలకు సంక్రమించిన హక్కులను ఇనుమడింపజేసే విధంగా పాలన.
- మైనారిటీ సంక్షేమాన్ని పెంచడానికి సచార్ కమిటీ, సుధీర్ కమిటీ, నివేదికల అమలు.

- ఎస్సీ వర్గీకరణ అంశాన్ని అధికారంలోకి రాగానే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి త్వరితంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటాం.
- ఎస్సీలలో ఉన్న అన్ని కులాలకు దామాషా పద్ధతి ప్రకారం సమన్యాయం జరగడం కోసం ఎస్సీ వెల్ఫేర్ డిపార్టుమెంటులో 3 ప్రత్యేక కార్పోరేషన్లు, ఒకటి మాదిగల కోసం, రెండోది మాలలు, మూడోది ఉపకులాల కోసం ఏర్పాటు చేస్తాం.
- ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయడానికి కావాల్సిన ప్రభుత్వ యంత్రాంగాన్ని నియమిస్తాం. పథకాలను త్వరితగతిన పూర్తి చేసే విధంగా ప్రభుత్వ అదనపు యంత్రాంగాన్ని తయారు చేస్తాం.
- తెలంగాణలో పెరుగుతున్న అత్యాచారాలను నివారించడానికి ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తాం. పెండింగ్‌లో ఉన్న కేసులను విచారించడానికి అన్ని జిల్లాలలో ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేస్తాం.
- అర్హులైన ఎస్సీ, ఎస్టీలకు గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తాం.
- మతోన్మాద హింస నివారణకు ప్రత్యేక చట్టం.
- దివ్యాంగులకు ప్రతి జిల్లా కేంద్రంలో జూనియర్ కాలేజీ స్థాయి వరకు రెసిడెన్షియల్ విద్య.
- సింగరేణి, ఆర్టీసీ లాంటి సంస్థల్లో పనిచేసి రిటైర్‌మెంట్ అయినా ప్రస్తుత బీపీఎల్ కుటుంబాల వారికీ ఆసరా పెన్షన్ వర్తింపు.
- దివ్యాంగుల శాఖను, మాతాశిశు సంక్షేమ శాఖ నుండి వేరుచేసి ప్రత్యేక శాఖగా ఏర్పాటు. రోస్టర్ పాయింట్ కుదింపు, పెన్షన్ పెంపు.
- అనాథల సంక్షేమానికి సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అనుసరించి పటిష్టమైన చట్టాలు.
- మహిళలు, థర్డ్ జెండర్, ఇతర అణగారిన వర్గాల సాధికారత. లింగవివక్ష, హింస నివారణ.
- కులదురహంకార ,పరువు హత్యలు, గృహహింస నివారణకు కఠిన చర్యలు .
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళ, మైనారిటీ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు (ఈబీసీ) ఫైనాన్స్ కార్పోరేషన్.
- మహిళలకు పావలా వడ్డీకి రుణాలు. బీడీకార్మికులు, అసంఘటిత రంగ మహిళలకు వేతనాల పెంపు.
- కార్మిక సంక్షేమ చట్టాల పటిష్టంగా అమలు, అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే కనీస వేతన చట్ట సవరణ.
- ఆసరా పథకం లబ్ధిదారుల వయస్సు 65 నుంచి 58కు కుదింపు.
- వృద్ధులకు నెలకు రూ.2000/-, దివ్యాంగులకు నెలకు రూ.3000/- పెన్షన్ అమలు.
- అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడేషన్, వైద్య సౌకర్యం, గృహవసతి, సంక్షేమానికి ప్రత్యేక నిధి.
- లాయర్ల సంక్షేమానికి పటిష్ట విధానాలు. 5 సంవత్సరాల లోపు ప్రాక్టీస్ చేస్తున్నవారికి ప్రతినెలా స్టైఫండ్. లాయర్ల సంక్షేమానికి ప్రత్యేక నిధి ఏర్పాటు.
- యువతకు నెలకు రూ.3000/- నిరుద్యోగ భృతి

- వయోవృద్ధులు (సీనియర్ సిటిజన్స్) సంక్షేమానికి ఉన్నచట్టాన్ని పటిష్టంగా అమలుచేస్తాం. ప్రయాణంలో 50% రాయితీ, ఉచిత వైద్య సదుపాయం, మానసికోల్లాస కేంద్రాలు ఏర్పాటు.
- మద్యపాన నియంత్రణకు కార్యాచరణ ప్రణాళిక.

**4. ఉపాధి / ఉద్యోగం:**

- ఏటా క్రమం తప్పకుండా ఉద్యోగ క్యాలెండర్.
- అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో లక్ష ఉద్యోగాలు.
- యువతకు గ్రూప్స్/సివిల్స్ పరీక్షలకు అన్ని జిల్లా కేంద్రాలలో ఉచిత శిక్షణ కేంద్రాలు.
- పాలిటెక్నిక్, డిగ్రీ ఆపైన చదువుకుని నిరుద్యోగులుగా ఉన్న యువతకు నెలసరి నిరుద్యోగ భృతి.
- స్కిల్ డెవలప్ మెంట్ పథకాలను ప్రైవేట్ సంస్థలకు యిచ్చే పద్ధతికి స్వస్తి. ఐటీఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కళాశాలలు, తదితర సంస్థల ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ. పర్యవేక్షణకు రాష్ట్ర స్థాయి సంస్థ ఏర్పాటు.
- చేనేత, గృహ, కుటీర పరిశ్రమలు, సాంప్రదాయ వృత్తుల అభివృద్ధి, ఆధునికీకరణ పరిరక్షణకు ప్రత్యేక బోర్డు.
- కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, తదితర ఉద్యోగులకు సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం న్యాయం. ఉద్యోగ భద్రత. సమానపనికి సమానవేతనం ప్రాతిపదికన జీతాల సవరణ.
- ప్రభుత్వోద్యోగులకు సీపీఎస్ పెన్షన్ విధానం బదులు పాత పెన్షన్ విధానం కొనసాగింపు.
- త్వరలోనే పీఆర్‌సీ ప్రకటనలు అమలు.

**సాంప్రదాయిక వృత్తులు:**

- ఆర్థిక భద్రతకు భరోసా ఇవ్వగలిగే రీతిలో వృత్తులు ఆధునీకరణ, శిక్షణ, పనిముట్లు అందజేత.ప్రతి వృత్తికి విడిగా ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రుణాలు రాయితీలు. మార్కెట్‌తో అనుసంధానం.
- పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు.

**గల్ఫ్ కార్మికులు:**

- ప్రైవేటు రిక్రూటింగ్ ఏజెన్సీల రద్దు.
- ప్రభుత్వ సంస్థల ద్వారానే రిక్రూట్ మెంట్, శిక్షణ.
- విదేశాలలో ఇబ్బందులు పడే కార్మికులకు సహాయ సహకారాలకై ప్రత్యేక ఎన్నారై శాఖ.
- హైద్రాబాదులో సౌదీ కాన్సులేట్ ఏర్పాటుకు కృషి.
- హెల్త్ ఇన్సురెన్స్, ప్రమాద బీమా.

**5. వ్యవసాయం:**

- జలవిధానం ప్రకటిస్తాం. గొలుసుకట్టు చెరువుల మరమ్మత్తు, సమర్థ నిర్వహణ. సూక్ష్మ, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఊతం.
- భారీ ప్రాజెక్టులను వేగంగా పూర్తిచేస్తాం.
- విత్తనం వేసే సమయంలోనే మద్దతు ధర ప్రకటన.

- ఉత్పత్తుల కొనుగోలులో ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుంది. రైతు పక్షపాత మార్కెట్ విధానాలు.
- వ్యవసాయాధారిత రంగాలకు ప్రోత్సాహం. ప్రత్యేక ఫుడ్/ఆగ్రో ప్రాసెసింగ్ పాలసీ, ప్రోత్సాహకాలు.
- రైతులు, కౌలు రైతులు, వాస్తవ సాగుదారులకు బ్యాంకు రుణాలు, ఇన్సురెన్స్, ఇన్‌పుట్స్ (విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు), నష్టపరిహారం, ఇన్సురెన్స్ సకాలంలో న్యాయంగా అందేలా చర్యలు.
- పంట నష్టపోతే సకాలంలో పంట నష్ట పరిహారం.
- ఆదాయ భద్రత కోసం రైతు కమిషన్ ఏర్పాటు.
- 2 లక్షల రూపాయల లోపు ఏకకాల రుణమాఫీ, రైతులకు వడ్డీలేని రుణాలు సకాలంలో అందించడం.
- వ్యవసాయ మార్కెట్ ఒడిదుడుకులను తట్టుకునేందుకు ధరల స్థిరీకరణ, మార్కెట్ ఇంటర్వెన్షన్ కోసం రూ.10 వేల కోట్లతో నిధి ఏర్పాటు.
- వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రతి రైతుకు పెట్టుబడి సాయంగా ప్రతియేడాది ఎకరాకు రూ.10 వేల చొప్పున అందజేత.
- వ్యవసాయ విస్తరణ వ్యవస్థ పటిష్టం.
- సన్న, చిన్నకారు రైతుల పంట ఇన్సురెన్స్ ప్రీమియం చెల్లింపు బాధ్యత ప్రభుత్వమే తీసుకుంటుంది.
- సమగ్ర భూసర్వే నిర్వహించి అసలైన పట్టాదారులందరికి పాస్‌బుక్స్, రెవెన్యూ ఫారెస్ట్ జాయింట్ సర్వే చేసి ఫారెస్ట్ ఏరియాలోని రైతులకు న్యాయం చేస్తాం.
- ముంపు బాధితులకు తక్షణ సహాయం.
- రైతులు, రైతు కూలీలు, కౌలు రైతులకు జీవిత బీమా వర్తింపజేస్తాం.
- రూ. 2 వేల కోట్లతో ప్రకృతి వైపరీత్య మరియు కరువు కాటకాల కోసం నిధి ఏర్పాటు.

**రైతుపక్షపాత భూసేకరణ విధానం:**

- నాలుగేళ్ల పాలనలో జరిగిన అన్ని భూసేకరణలపై సమీక్ష. ఇంకా పెండింగ్‌లో ఉన్న వాటిపై 8 నెలల మారటోరియం. బాధితులకు ఉపశమనం కలిగించే విధంగా చర్యలు.
- నష్టపరిహారం, సహాయ పునరావాస విధానాల రూపకల్పన, అమలులో మానవీయ కోణం.
- 2016 భూసేకరణ చట్టంలోని అమానవీయ, రైతు వ్యతిరేక అంశాల తొలగింపు.

**6. విద్య:**

- బడ్జెట్‌లో విద్యారంగానికి బడ్జెట్ పెంపు.
- పాఠశాల విద్యావ్యవస్థ నిర్వహణ, నియంత్రణకు ప్రత్యేక కమిషనరేట్ ఏర్పాటు
- విద్య కార్పొరేటీకరణకు స్వస్తి,
- ప్రభుత్వ స్కూళ్ళలో ఇంగ్లీషు మీడియం, అంగన్‌వాడి కేంద్రాలతో అనుసంధానం.
- ప్రైవేట్ స్కూళ్ళల్లో ఫీజుల నియంత్రణకు కమిషన్ ఏర్పాటు
- హైస్కూల్ స్థాయి నుండి విద్యార్థులందరికీ రెసిడెన్షియల్ విద్య
- యూనివర్సిటీలకు బ్లాక్ గ్రాంటులు పెంపు

- సకాలంలో ఫీజు రీయింబర్స్‌మెంటు విడుదల
- అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లోని ఖాళీల భర్తీకి అధిక ప్రాధాన్యత.
- మండల కేంద్రంలో ఐటీఐ / జూనియర్ కాలేజీ నియోజకవర్గ కేంద్రంలో పాలిటెక్నిక్ / డిగ్రీ కళాశాల, జిల్లాకు ఒక ఇంజనీరింగ్ కాలేజీ, పీజీ సెంటర్ ఏర్పాటు.
- మహిళా, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు.
- తెలంగాణ ప్రభుత్వం గుర్తింపు పొందిన విద్యా సంస్థలలో విద్యా ప్రమాణాలు పెంపు దిశగా విధి విధానాలు రూపొందిస్తాం.
- గుర్తింపు పొందిన విద్యా సంస్థలలో పని చేస్తున్న బోధనా, బోధనేతర సిబ్బంది సంక్షేమం కోసం విధి విధానాలను రూపొందిస్తాం.
- ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యా సంస్థలలో విద్యనభ్యసిస్తున్న అర్హతగల విద్యార్థుల సంక్షేమం మరియు విద్యాభివృద్ధికి విధి విధానాలను రూపొందిస్తాం.
- విద్యా ప్రమాణాలు పెంచి రాష్ట్రవ్యాప్తంగా ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను శాస్త్రీయంగా నిర్ణయించి సకాలంలో విడుదల చేస్తాం.

**7. వైద్యం/ఆరోగ్యం:**

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, సబ్ సెంటర్లను పటిష్టపరచడం ద్వారా గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన, ఉచిత వైద్యసౌకర్యం.
- అంగన్‌వాడీ/ ఆశావర్కర్లను పిహెచ్‌సీలకు అనుసంధానం.
- పట్టణాలలో ఉచిత 'బస్తి క్లినిక్' ల ఏర్పాటు. ఉచిత వైద్య పరీక్షలు.
- ప్రతి నియోజకవర్గ వైద్య కేంద్రంలో(ఏరియా హాస్పిటల్) లేబర్ రూమ్స్, ఆపరేషన్ థియేటర్స్ స్పెషలిస్టుల నియామకం.
- ఆదివాసీ, గిరిజన ప్రాంతాల్లో ట్రైబల్ హెల్త్ కేర్ మిషన్.
- ఆర్ఎంపీలకు శిక్షణ, సర్టిఫికెట్ల జారీ.
- 104 , 108 సేవలు ప్రభుత్వ పరిధిలోకి తెచ్చేలా కార్పొరేషన్ ఏర్పాటు.

**8. మౌలిక సదుపాయాలు:**

- 100 యూనిట్ల లోపు వినియోగదారులకు ఉచిత విద్యుత్.
- విద్యుత్తులో టెలిస్కోపింగ్ బిల్ విధానం రద్దు. పాత విధానం వాడకం.
- ఇంటి పన్ను క్రమబద్ధీకరణ
- ప్రతి గ్రామానికి పక్కా రోడ్డు, రక్షిత మంచినీరు, బస్సు సౌకర్యం
- గ్రామీణ ప్రాంతాల నుంచి మండల కేంద్రాల వరకు రోడ్ల అభివృద్ధి, పునరుద్ధరణ
- హైవేలలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు
- హైవేలపై టోల్ గేట్ల దగ్గర వైద్య సౌకర్యాలు
- హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా నిరుపేదలందరికి సొంత ఇండ్లు.

- హౌసింగ్ బోర్డు ద్వారా పట్టణాలలో శాటిలైట్ టౌన్‌షిప్‌ల అభివృద్ధి, అల్పాదాయ, మధ్యతరగతి వాళ్లకు హౌసింగ్ సౌకర్యాల కల్పన.

**9. సాంస్కృతిక రంగం:**

- తెలంగాణ భాష, యాసల వికాసానికి యూనివర్సిటీలు, అకాడమీల ద్వారా కృషి
- జానపద కళలు, సాంప్రదాయ కళల పరిరక్షణ, గుర్తింపు, గౌరవ వేతనం
- తెలంగాణ ఉద్యమ కళాకారులకు గుర్తింపు, గౌరవ వేతనం
- చారిత్రక కట్టడాలను, అవశేషాలను, ప్రదేశాలను వారసత్వ సంపదగా గుర్తింపు. పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుట
- తెలంగాణ సినీ రంగానికి ప్రోత్సాహం, తెలంగాణ నేపథ్యంతో నిర్మించిన సినిమాలకు పన్ను రాయితీ
- తెలంగాణ ఫిల్మ్ ఇన్స్టిట్యూట్ ఏర్పాటు

**10. పారిశ్రామిక రంగం:**

- సూక్ష్మ పరిశ్రమల ఏర్పాటుకు ప్రత్యేక యంత్రాంగం, విద్యుత్/పన్ను రాయితీ. పారిశ్రామిక క్లస్టర్లకు, భారీ పరిశ్రమలకు అనుసంధానం
- పరిశ్రమల స్థాపనకు సత్వర అనుమతులు, పారదర్శక విధానాలు.
- పారిశ్రామిక కాలుష్యాన్ని అరికట్టడం.
- ఖాయిలా పడిన పరిశ్రమల పునరుద్ధరణకు విధానం.
- సింగరేణికి అనుబంధంగా చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ప్రోత్సాహం. కొత్త ఓపెన్ కాస్టులు వుండవు.
- గృహ కుటీర పరిశ్రమలకు ప్రత్యేక కార్పోరేషన్, మార్కెటింగ్ సౌకర్యాల కల్పన.
- స్థానిక వనరుల ఆధారంగా పరిశ్రమల స్థాపనకు ఆర్థిక సాయం, ప్రోత్సాహకాలు రాయితీలు.
- అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోగా నిజాం షుగర్స్, సిర్పూర్ పేపర్ మిల్, సారంగాపూర్ షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించి లాభదాయకంగా నడిపేందుకు చర్యలు.
- సోలార్ యూనిట్ల స్థాపనకు, రూఫ్‌టాప్ యూనిట్ల ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు రాయితీలు.
- పెట్రో ఉత్పత్తులను జీఎస్టీ పరిధిలోకి తెస్తాం.

జై తెలంగాణ

జై జై తెలంగాణ






# పీపుల్స్ ఫ్రంట్

## ఉద్యమ ఆకాంక్షల ఎజెండా

People's Front, Hyderabad. Prof Kodandaram. Printed at: Caxton Offset Pvt Ltd., Hyd. Copies : 10,000 Nos.